క్లుప్తంగా

ఆర్టీసీ లక్కీ డిప్ విజేతలు వీరే



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్టీసీ అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్త బస్టాండు ఆవరణలో ప్రయాణికుల సమక్షంలో చింతలపూడి, భీమవరం, ద్వారకాతిరుమల (భీమడోలు), ద్వారకాతిరుమల (దెందులూరు)రూట్లలో డిసెంబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రయాణించిన ప్రయాణికుల టికెట్లకు ఆర్టీసీ ఏలూరు డిపో అధికారులు గురువారం లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ప్రకటించారు. చింతలపూడి రూట్‌లో శ్రీనివాసరావు, రాము, జెన్నీ, ద్వారకాతిరుమల (దెందులూరు) రూట్‌లో లక్ష్మి, ఉమా మహేశ్వరి, ప్రసాద కుమార్, ద్వారకాతిరుమల (భీమడోలు) రూట్‌లో సత్యవతి, శ్రీధత్, శేషరత్నం, భీమవరం రూట్‌లో మారీ రీనా, సుజిమణి, లక్ష్మి విజేతలుగా నిలిచారు. వీరికి ఏలూరు ఆర్ఎస్ షాపింగ్ మాల్ సంస్థ సౌజన్యంతో బహుమతులను అందించామని ఏలూరు డిపో మేనేజరు బి.వాణి తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ఆర్ఎస్ షాపింగ్ మాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హత, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలివ్వాలి

ఏలూరు (టూటౌన్): అర్హత, ప్రతిభ, మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అవినీతికి పాల్పడి ఉద్యోగాలు భర్తీ చేయడం తగదని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగాల భర్తీ విషయంలో పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తుంటే ఆవేదన, ఆందోళన చెందాల్సి వస్తోందని తెలిపారు. జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబరులో వైద్య అధికారులు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితర 68 ఉద్యోగాలకు నియామకంలో అర్హుల జాబితా తప్ప మెరిట్, తుది జాబితా ప్రచురించకుండా అభ్యర్థులను గందరగోళంలోనెట్టి, నచ్చినవారికి, ముడుపులిచ్చిన వారికి ఉద్యోగాలు కట్టబెట్టినట్టు వార్తలు రావడం దురదుష్టకరమని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవి కోరారు.

ప్రయాణికురాలి నక్లెస్ చోరీ

ఏలూరు టౌన్: ఏలూరు కొత్త బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న ఒక ప్రయాణికురాలి మూడు కాసుల నక్లెస్ చోరీకి గురైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నల్లజర్లకు చెందిన శీరివెళ్ల ప్రమీలారాణి ఈనెల 18వ తేదీ సాయంత్రం ఏలూరు వచ్చి తిరిగి కొత్త బస్టాండ్ వద్ద బస్సు ఎక్కేందుకు వెళ్లింది. బస్సు ఎక్కుతుండగా ఆమె బ్యాగ్‌లోని మూడు కాసుల నక్లెస్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు.

డీఎంహెచ్ఓ కార్యాలయంలో తనిఖీలు



డీఎంహెచ్ఓ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న విజయలక్ష్మి

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేశారు. ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ నర్సులు, ఫార్మాసిస్టులు, డీఈఓ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ పోస్టుల భర్తీలో లోపాలు ఉన్నాయంటూ ఆరోపణలు రావటంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ మస్తాన్ ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని విజయలక్ష్మి తెలిపారు. పోస్టుల భర్తీలో రోస్టర్ కమ్ మెరిట్ ఆధారంగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని, అవకతవకలు జరగలేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట తెలిపారు.

సంక్షేమ 'రేడు' సీఎం జగన్

- వైద్య, రక్తదాన శిబిరాలు, క్షీరాభిషేకాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే నాని, హోం మంత్రి వనిత



జెడ్పీ సమావేశ మందిరంలో కేకు కట్ చేస్తున్న మంత్రి వనిత, ఎమ్మెల్యే నాని, జెడ్పీ చైర్‌పర్సన్, మేయర్

ఏలూరు టౌన్: సంక్షేమ పథకాల 'రేడు'కు జనం జేజేలు పలికారు. జనహృదయ నేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఏలూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. హోం మంత్రి తానేటి వనిత, ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. గన్ బజార్ ప్రాంతంలో నగరంలోని సచివాలయ ఉద్యోగులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.

జనం మెచ్చిన నేత జగన్

సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన పాలనతో ప్రజల మన్ననలు చూరగొంటున్నారని వివరించారు. చంద్రబాబు హయాంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే.. దానిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గాడిలో పెట్టడంతో పాటు సంక్షేమ పథకాలను కొనసాగించారని చెప్పారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు.

మహిళల సాధికారతకు బాటలు

జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మహిళా సాధికారతకు బాటలు వేస్తూ సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేరవేస్తున్నారని చెప్పారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతిగా సీఎం జగనన్న నిలిచారని తెలిపారు. బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ రాజ్యాధికారంలో భాగస్వాములను చేసేందుకు సీఎం జగన్ చేస్తోన్న కృషికి దేశ వ్యాప్తంగా విశేష స్పందన వస్తుందన్నారు. ఈ వేడుకల్లో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, ఏలూరు మహిళా కార్పొరేటర్లు తుమరాడ స్రవంతి, పిల్లంగోళ్ల శ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, ఇనపనూరి కేదారేశ్వరి, యర్రంశెట్టి సుమన్, సుంకర చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, జెడ్పీ సీఈఓ కె.సుబ్బారావు తదితరులున్నారు.

సచివాలయ ఉద్యోగుల సంబరాలు

ఏలూరు నియోజకవర్గంలోని సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను ఎమ్మెల్యే ఆళ్ల నాని కట్ చేశారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తమకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లోనూ సచివాలయ ఉద్యోగులంతా సీఎం జగన్ వెంట ఉండాలని సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ 13/2020 ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ జీవీఎస్ శ్రీనివాస్ కోరారు. జగనన్న పుట్టిన రోజును గ్రామ, వార్డు సచివాలయ దినోత్సవంగా తమ అసోసియేషన్ ప్రతి ఏటా పండుగలా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ సీఎం జగన్ అధికారం చేపట్టిన వెంటనే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను రూపొందించి రాష్ట్ర వ్యాప్తంగా 1.34 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టించి యువతకు ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేసిన సీఎం జగన్ దార్శనికతకు అందరూ జై కొడుతున్నారని చెప్పారు. ఏలూరులోని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పార్టీ నాయకులు హాజరయ్యారు.



గన్‌బజార్ సెంటరులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాని, మేయర్ నూర్జహాన్, శ్రీనివాస్

పేదలకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాము

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక 15 డివిజన్‌లో కార్పొరేటర్ తంగెళ్ల రాము పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేరిట ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని రాము ఆరోపించారు. వైఎస్సార్ సీపీ హయాంలో పేదలతో పాటు మధ్య తరగతి ప్రజలు సైతం అభివృద్ధి బాట పడుతున్నారని సంతోషం వ్యక్తం చేసారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కుల, మత, వర్గ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. ఫలితంగా ప్రజలు పేదరికం నుంచి బయటపడి సంతోషంగా జీవిస్తున్నారని వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేవారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అప్పిరెడ్డి రంగ ముత్యాలు, వెంకట జయరామరెడ్డి, ఎలగ అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం



సదస్సులో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్

ఏలూరు (టూటౌన్): సమాజంలో పేదరిక విముక్తే లక్ష్యంగా ఐక్యతాపథం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్ అన్నారు. స్థానిక సెయింట్ గ్జేవియర్ పాఠశాల ఆవరణలో గురువారం రాత్రి ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జూలై 23న తడలో చేపట్టిన ఐక్యతా విజయపథం యాత్ర తుని వరకూ సాగుతుందన్నారు. ఇప్పటి వరకు 46 నియోజకవర్గాల పరిధిలోని 850 పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 2100 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిచామని చెప్పారు. ఏలూరు నగరంలోనే తాను పుట్టానని, ఏలూరు నగరం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పేదలకు సరైన నాయకత్వం లేకపోవడంతో వారు అనేక సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. అంబేడ్కర్ రిజర్వేషన్ల కారణంగా రాజకీయాల్లోకి పేదలు వస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్లు కావస్తున్నా నేటికీ పేదల్లో వెనుకుబాటు తనం కన్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదస్సుకు సంఘీభావంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పాల్గొని మాట్లాడారు. తొలుత విజయకుమార్ పాదయాత్రకు స్థానిక జూట్ మిల్లు సెంటర్ వద్ద ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ కుమార్, జి.జయశ్రీ, శ్రీలత, ఎరుకుల హక్కుల సంఘం నాయకులు ధర్మన్న, కార్పొరేటర్ ఎం.నిర్మల, డాక్టర్ గోపి, కందుల రమేష్, డి.అబ్రహాం మాస్టారు, పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

రూ.7.50 లక్షల్లోపు ఆదాయానికి ట్యాక్స్ ఉండదు



సమస్యలపై పరిష్కారాలు వివరిస్తున్న ట్రెజరీ అధికారులు

ఏలూరు (టూటౌన్): విశ్రాంత ఉద్యోగులు రూ.7.50 లక్షల్లోపు ఆదాయానికి ఎటువంటి పన్నూ చెల్లించక్కరలేదని ట్రెజరీ అధికారులు తెలిపారు. స్థానిక కోటదిబ్బ వద్ద విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ట్రెజరీ అధికారులు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను నివృత్తి చేశారు. ఓల్డ్ రివిజన్, న్యూ రివిజన్ గురించి వివరించారు. విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్లను 2024 జనవరి1 నుంచి ఫిబ్రవరి 29లోగా సమర్పించాలని అన్నారు. ప్రతి నెలా 17న పెన్షన్ ఆఫీసులో విశ్రాంత ఉద్యోగుల సమావేశానికి ట్రెజరీ అధికారులు పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో డీడీటీ కృష్ణ, ఏటీఓ సత్యనారాయణ, ఎస్‌టీఓ స్వరాజ్యమని, విశ్రాంత ఉద్యోగులు బి.ఆంజనేయులు, డి.గంగాధరరావు, ఇజ్రాయేల్ మాస్టర్, ఆర్ వెంకటేశ్వర్లు, ఎ.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పథకాల అమలు



సదస్సులో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్): మైనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా న్యాయసేవాధికారం సంస్థ జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవన్‌లో గురువారం మైనార్టీల హక్కులపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పొందడంలో సమస్యలు ఎదురైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించాలని కోరారు. మైనార్టీలకు జీవితంలోఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఉచితంగా జిల్లా న్యాయసేవాసంస్థ సహాయం అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమలో జీపీ బీజే రెడ్డి, పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కోనే సీతారాం, న్యాయవాది కూనా కృష్ణారావు, కె.రత్నం బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళపై చీటింగ్ కేసు

ఏలూరు టౌన్: ఒక వ్యక్తితో సహజీవనం కొనసాగిస్తున్న మహిళ ఆ వ్యక్తి మరణించడంతో తానే భార్యనంటూ రెవెన్యూ శాఖ నుంచి సర్టిఫికెట్లను పొంది మృతుని బెనిఫిట్స్ అన్ని పొందే ప్రయత్నం చేయడంతో మృతుని తల్లి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై ఏలూరు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌కు చెందిన కోమవరపు జ్ఞాన శిరోమణి భర్త ఏసుదాసు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించారు. ఆమెకు చిన్న కుమారుడైన జాషువాకు ఏసుదాసు మరణానంతరం కారుణ్య నియామకంలో ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం ఇచ్చారు. జాషువాకు వివాహం కాగా అతని భార్యతో మనస్పర్థలతో విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటున్నాడు. అతనికి పరిచయమైన శ్రీరామ్‌నగర్‌కు చెందిన కుంపటి రత్నకుమారి సహజీవనం చేస్తూ ఉండగా జాషువా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. జాషువా తన భర్త అని రెవెన్యూ శాఖకు దరఖాస్తుచేసుని మరణ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందింది. జాషువా బెనిఫిట్స్ అన్నీ ఆమె పొందడంతో జ్ఞానశిరోమణి ఏలూరు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రత్నకుమారిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

ఏలూరు టౌన్: తాళాలు ఉన్న ఇంటిలో వెండి, బంగారం ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఏలూరు సమీపంలోని పట్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న ఉల్లేటి కుర్తి శ్రీసాయి చందన తన కుటుంబంతో ఈనెల 14వ తేదీ రాత్రి ఊరు వెళ్లారు. తిరిగి బుధవారం వచ్చారు. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంతో ఇంటిలోనికి వెళ్లిచూడగా 24 గ్రాములు బంగారపు వస్తువులు, మోటారు సైకిల్, అరకేజీ వెండి వస్తువులు చోరీకి గురయ్యాయి. త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేపట్టారు.

ఇంటింటా సంక్షేమ పంట



మహిళలు పొందిన పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచీ రాష్ట్రంలో ఇంటింటా సంక్షేమ పంట పండిస్తున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 137వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం 1, 2వ డివిజన్లలో కార్పొరేటర్లు ఆరేపల్లి రాధిక, సత్తిబాబు, జున్నూరు కనక నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ పాదయాత్రగా వెళ్లి ప్రజలకు అందుతోన్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ సామాజికంగా అనేక దశాబ్దాలుగా వెనుకబాటుకు గురవుతూ, దీన స్థితిలోని ప్రతి పేద వర్గాన్ని ఆదుకుంటూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చేలా, కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమయ్యేలా సీఎం జగన్ అండగా నిలుస్తున్నారని చెప్పారు. పేదల అభ్యున్నతిని చూసి చంద్రబాబు, టీడీపీ నేతలు తట్టుకోలేక రాజకీయంగా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఓటమి ఖాయమన్నారు. ప్రజలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఉన్నారనే కక్షతో పేదలకు మంచి జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, పార్టీ క్లస్టర్–1 అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, పార్టీ నాయకులు ఉన్నారు.

చాటపర్రులో రూ.10 కోట్ల అభివృద్ధి



చాటపర్రులో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

ఏలూరు రూరల్: వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. గురువారం పైడిచింతపాడు, చాటపర్రులో ఆయన అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు రూ.1.28 కోట్లు రూర్బన్ పథకం నిధులతో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు, రూ.2 కోట్లు ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధులతో పాటు రూ.1.50 కోట్లు పంచాయతీ నిధులతో సీసీ రోడ్లు నిర్మించామని చెప్పారు. రూ.62.76 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో ప్రత్యేక పైప్‌లైన్ వేసి, ఇంటింటికీ తాగునీటి కుళాయిలు బిగించామని తెలిపారు. సచివాలయ భవన నిర్మాణానికి రూ.25 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ.22 లక్షలు, పాల కేంద్రం నిర్మాణానికి రూ.18 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రూ.55 లక్షలతో ధాన్యం గోదాము నిర్మాణానికి స్థల సేకరణ చేస్తున్నట్టు చెప్పారు. రూ.42 లక్షలతో మూడు శ్మశాన వాటికలు, రూ.3 లక్షలతో కమ్యునిటీ మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. సర్పంచ్ గుడిపూడి రఘు మాట్లాడుతూ 111 మంది పేదలకు స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎంపీపీ వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్, కార్యదర్శి రవీంద్ర తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	31
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	20
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	13
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	24
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	22
ద్వారకాతిరుమల –ఏలూరు– బీహెచ్‌ఈఎల్	22.15	4822	18
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	37
ఏలూరు –తిరుపతి	16.00	4830	33

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఏలూరు టౌన్: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న ఒక మహిళ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఏలూరు సమీపంలోని సీతారాంపురానికి చెందిన మారుమూడి దావీదు తన భార్య కలిసి మోటారు సైకిల్‌పై ఈనెల 20వ తేదీ సాయంత్రం ఏలూరులో ఉన్న బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తున్నారు. ఏలూరు మినీ బైపాస్ రోడ్డులో ఎదురుగా వస్తున్న ఒక మోటారు సైకిల్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో వీరిద్దరు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఏలూరుప్రభుత్వాసుపత్రికి తరలించారు. దావీదు భార్య మారుమూడి వెంకటేశ్వరమ్మ (40) తీవ్ర గాయాలకు గురి కావడంతో ఆమెను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం ఉదయం మృతి చెందింది. ఈ ఘటనపై ఏలూరు త్రీ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

చీరలు, నిత్యావసరాల అందజేత



గన్ బజార్‌లో పేదలకు చీరలు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): క్రిస్మస్‌ను పురస్కరించుకుని అరసవల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 600 మంది పేదలకు చీరలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ అరసవల్లి అరవింద్ సారథ్యంలో చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా వీటిని అందజేస్తున్నట్టు చెప్పారు. ఏలూరు, కైకలూరు, చింతలపూడి, దెందులూరు, అమ్మపాలెం, కొవ్వలి గ్రామాల్లో నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించి నీతి వంతమైన జీవితాన్ని కొనసాగించాలని, ఆయన సూచించిన బోధనలు అనుసరిస్తూ ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, కాటి క్రిస్టోఫర్, తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న వరప్రసాదరావు

ఏలూరు (టూటౌన్): ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక లంకపేట నందు పెరికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ పెరికె వరప్రసాదరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. పేదల పెన్నిధి సీఎం వైఎస్ జగన్ ఇటువంటిపుట్టిన రోజు కార్యక్రమాలు మరిన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పలువురు పేద మహిళలు పాల్గొన్నారు.

కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ఏలూరు (టూటౌన్): నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం రెండో రోజు కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా కొనసాగింది. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు కోరారు. సీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సోమయ్యలు మాట్లాడారు.